ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 21-11-2025 | పేజీలు: 16

## శీతాకాలంలో రహదారులపై పొగమంచు వల్ల వాహన దారులు జాగ్రత్తలు పాటించాలి

- జాగ్రత్త లతో ప్రమాదాల నివా రణ సాధ్యం
- ప్రమాదాల నివారణ కై జిల్లా పోలీసులు రోడ్ సేఫ్టీ క్లబ్ ప్రా రంభం
- అప్రమత్తతో ఉంటూ రోడ్డు ప్రమాదాలను అరికడదాం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

3లో

# జిల్లాలో చలి పంజా

### పగటి పూటే చల్లటి వాతావరణంతో ఉక్కిరి బిక్కిరవుతున్న జనాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 20 ,( ప్రజాజ్యోతి )

జిల్లాలో తీవ్రమైన చలి వణికిస్తుంది .గత వారం రోజులుగా మునుపెన్నడు లేని విధంగా కనిష్ఠ ఉష్ణోగ్రత లు నమోదై జిల్లా అంతా చలి పంజా విసురుతాొంది. పగటి పూటే చల్లటి వాతావరణం ఉక్కిరి బిక్కిరి చేస్తుంది. సాయంత్రం 5 నుంచే చలితో బయటకు రావాలంటే జంకుతున్నారు .రాత్రి వేళలో ,వేకువ జామున మరింత తీవ్రతరం మవుతుంది. ఒక్క సారిగా మార్పు అయిన వాతావరణంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. వైరల్ జ్వరాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయి .జిల్లా వైద్యశాఖ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తమై అవసరమైన చర్యలు తీసుకొంటుంది.





## బంగారిగూడలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 60 ద్విచక్ర వాహనాలు, 10 ఆ టోలు, 2 మ్యాక్స్ స్వాధీనం
- అక్రమంగా మద్యం అమ్ముతు న్నటువంటి 3 బెల్ట్ షాపుల జ ప్తు
- గంజాయి, మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన
- ఎలాంటి అ సాంఘిక కార్యక లాపాల నిర్వహణ చట్టరీత్యా నేరం
- వాహనదారులు ట్రాఫిక్ నియ మ నిబంధనలు పాటించాలి
- ప్రజల సంరక్షణ, భద్రత కై క మ్యూనిటీ కాంటాక్ట్ ల నిర్వా హణ

## మంచిర్యాల రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రిలో బాలుడి మృతి

- డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల బాలుడు చనిపోయారని బంధువుల నరసన
- శ్వాస ఇబ్బందుల కారణంగా చనిపోయారని ఆసుపత్రి వర్గాల వివరణ



6లో

మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :

మంచిర్యాల పట్టణంలో పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలోని రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది . ఒక వైపు వైద్యం వికటించి బాలుడు మృతి చెందినట్లు బంధువులు ఆరోపణలు చేసి ఆస్పత్రి ఎదుట మృతుడి కుటుంబ సభ్యుల ఆందోళన చేపట్టారు . నాలుగు నెలల బాలుడు కార్తీక్ కు శిశువును నంజు కారణంగా ఆస్పత్రికి తరలించారు . శ్వాస కొస ఇబ్బందుల కారణంగా మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలుతెలిపారు.



# విత్తన చట్టం లోపాలను సవరించండి

రైతు సమస్యలు పరిష్కరించండి

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** విత్తన చట్టం లోని లోపాలను సవరించి రైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్ లోని సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి విత్తన చట్టంలోని లోపాలు, తద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తెలంగాణా కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో "కేంద్ర ముసాయిదా విత్తన చట్టం 2025" పై తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకెట అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ లోని తెలంగాణ సీడ్ కార్పోరేషన్ ఆఫీసు హాల్ లో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చట్టం అమలు, దాని లోని లోపాలు, మార్కెట్లో విత్తనాల నాణ్యతను నియంత్రించడం, రైతులకు సరసమైన ధరలకు అధిక దిగుబడి విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడటం, నకిలీ లేదా నాణ్యత లేని విత్తనాల అమ్మకాలను అరికట్టడం, నష్టాల నుండి రైతులను రక్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, విదేశీ విత్తన రకాలను అందించటానికి విత్తనాల దిగుమతులను సరళీకరించడం, రైతుల హక్కులను కాపాడటం, విత్తన సరఫరా గొలుసులలో పారదర్శకత, జవాబుదారీతనం నిర్ధారించడం పై రైతు సంఘాల ప్రతినిధులు చర్చించారు. అనంతరం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుని కలిసి విత్తన చట్టంలోని లోపాలు, తద్వారా రైతులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల చట్టం లోని లోపాలపై పూర్తి స్థాయిలో విశ్లేషించి సలహాలను సూచనలను కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన




**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితా సవరణకు మరోసారి షెడ్యూల్ ప్రకటించింది. నవంబర్ 20 నుంచి 23వ తేదీ వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది.

**స్పెషల్ డ్రైవ్**

నవంబర్ 20న ఓటర్లవి దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణవి నవంబర్ 22న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, నవంబర్ 23న తుది ఓటర్లవి జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని పేర్కొన్నారు. మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్ కు ఐదు రోజులలోపే గ్యాప్ ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్ కమిషన్ పంచాయతీ ఎన్నికల కోసం గతంలోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతం లోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తుపై జరగవు. ఆయా అభ్యర్థులకు పార్టీలు మద్దతు మాత్రమే ఇస్తాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది.

**మిగతా పార్టీలపై ప్రభావం**

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం మిగతా పార్టీల నిర్ణయం పైనా ప్రభావం చూపనున్నది. అనివార్యంగా ఇతర రాజకీయ పార్టీలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీలో బీసీలకు రిజర్వేషన్ల సందర్భంగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. ఇప్పుడు ఆ రకంగా అమలు చేయపోతే ఆ పార్టీలకు బీసీలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో చట్ట ప్రకారం ఇప్పటికే 22- 23 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. దీనిని చట్టపరంగా 42 శాతంకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు హైకోర్టు స్టే ఇచ్చింది. సుప్రీం కోర్టు కూడా హైకోర్టు ప్రకారం నడుచుకోవాలని సూచన చేసింది. ఈ క్రమంలో వచ్చే మార్చిలోగా పంచాయతీల్లో పాలక వర్గాలు కొలువు దీరక పోతే ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన దాదాపు రూ.3 వేల కోట్లు ల్యాప్స్ కానున్నాయి. ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో 50 శాతం లోపే రిజర్వేషన్లతో ఎన్నికలకు ప్రభుత్వం వెళ్తున్నది.



## నావికాదళ మాజీ అధికారి రవీందర్ చౌహాన్‌కు ఆత్రం సుగుణక్క ఘన సన్మానం

**ఉట్నూర్ , నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** దేశ రక్షణలో 38 సంవత్సరాల పాటు అంకితభావంతో పని చేసి ఇటీవల పదవీ విరమణ పొందిన నావికాదళ మాజీ అధికారి రవీందర్ చౌహాన్‌ను ఉట్నూర్ మండల కేంద్రం లోని ఆయన నివాసంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ దేశ సరిహద్దులు, సముద్ర మార్గాల భద్రత కోసం ఎంతోకాలం నిబద్ధతతో పనిచేసిన రవీందర్ చౌహాన్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. కుటుంబాన్ని, గ్రామాన్ని దూరంగా ఉంచుకుని దేశం కోసం 38 ఏళ్లపాటు పనిచేయడం ఆయన ధైర్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మన ప్రాంతం నుండి ఇలాంటి పెద్దస్థాయి పదవులు చేరుకోవడం యువతకు ప్రేరణ చిన్న స్థాయి నుంచి ప్రారంభించి క్రమంగా సీఐ స్థాయి వరకు ఎదగడం కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధ్యమని నిరూపిస్తుందని అన్నారు. దేశానికి సేవ చేసిన వ్యక్తిని సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నానని సుగుణక్క పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో లాల్ షా, తిరుపతి, తిత్రే గోవింద్, ప్రశాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన పాఠశాల పైకప్పు

**లక్ష్మణ చాంద, నవంబర్ 20 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని పొట్టపెల్లి (కే) ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల పైకప్పులు శిథిలావస్థకు చేరడంతో వర్షాకాలంలో గది పైకప్పు రేకుల నుండి వర్షం పడటంతో గదుల్లో నీరు నిలిచి విద్యార్థులకు కూర్చుండ రాకుండా ఉంటుందని అలాగే గదిలో ఉన్న ఫైల్స్ పాఠ్య పుస్తకాల తో పాటు ఇతర సామాగ్రి కూడా తడుస్తున్నాయని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వచ్చే విద్యా సంవత్సరం వరకు పాఠశాల పైకప్పు రేకులను మార్చి కొత్త రేకులను వేసి మరమ్మత్తులను చేపట్టాలని తెలియజేశారు.



## శీతాకాలంలో రహదారులపై పొగమంచు వల్ల వాహన దారులు జాగ్రత్తలు పాటించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో శీతాకా లం ప్రారంభం సందర్భంగా తెల్లవారుజామున తీవ్రమైన పొ గ మంచు ఏర్పడుతోంది. దీని వల్ల రహదారులపై కనుచూపు 10%-%20 మీటర్లకే పరిమిత మ వుతూ, వాహనాలు ఒకదాని కొకటి చూడకముందే ఢీకొనే సంఘటనలు సంభవించే అవకాశాలు ఉన్నందున, అదేవి ధంగా దీనికి తోడు డ్రైవర్లు నిద్రలేమితో వాహనాలు నడ పడం, అలాగే కొంతమంది తమ వాహనాలను ప్రధాన రహ దారులపై ఎలాంటి లైట్లు లేదా రిఫ్లెక్టివ్ గుర్తులు లేకుండా పా ర్క్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారాలు ఎక్కువ శా తం. ఈ సందర్భంగా ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ శీతాకాలంలో ప్ర జలు పాటించాల్సిన సూచన లు ఈ క్రింద వెల్లడించారు:



**పొగ మంచుతో కూడిన వాతావరణంలో డ్రైవర్లు పాటించవలసిన జాగ్రత్తలు**

అవసరం లేని ప్రయాణాలు మా నుకోవలి, పొగ మంచు అత్యధికంగా ఉన్న సమయా ల్లో (ఉ. 4 గంటల నుండి 8 గం టల వరకు, రా. 10 గంటల త రువాత) ప్రయాణాలను వీలై నంత వరకు తగ్గించుకోవాలి. హెడ్‌లైట్లు తప్పనిసరిగా లో బీ మ్‌లో ఉంచాలి, హై బీమ్ పొగ మంచులో ప్రతిబింబించి మరో వైపు మనముందున్న రహదా రిని కనబడకుండా చేస్తుంది. ఫాగ్ లైట్లు ఉంటే వాటిని ఉప యోగించాలి, ఇవి రహదారికి తక్కువ ఎత్తులో వెలుగునిస్తూ ముందున్న భాగాన్ని స్పష్టంగా కనిపించేలా చేస్తాయి. సేఫ్టీ డిస్టెన్స్ పాటించాలి,ముందున్న వాహనం నుండి సాధారణ కం టే మూడు రెట్లు ఎక్కువ దూ రం పాటించాలి. ఆకస్మిక బ్రేకు లు వేయకుండా ఉండాలి. బదులుగా నెమ్మదిగా, తక్కువ వేగంతో డ్రైవింగ్ చేయాలి. స్టే ఇన్ లైన్ డ్రైవింగ్, రోడ్ మా ర్కింగ్ లైన్స్ కనబడకపోయినా రహదారి అంచులను అను స రిస్తూ డ్రైవింగ్ చేయాలి. అత్య వసర పరిస్థితుల్లో మాత్రమే హా జర్డ్ లైట్లు ఆన్ చేయాలి, ప్ర యాణ సమయంలో నిరంతరం హాజర్డ్ లైట్లు ఆన్ చేయడం ఇ తర డ్రైవర్లను గందరగోళానికి గురిచేస్తుంది.

**నిద్రలేమి ప్రమాదకరం**

నిద్రపోకుండా వాహనం నడప డం అత్యంత ప్రమాదకరం. రాత్రిపూట దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు ప్రతి 2 గంటలకు 10 నిమిషాలు తప్పనిసరిగా విరామం తీసుకోవాలి. తీవ్రమై న అలసట, కళ్లెదురుగా మసక గా కనిపించడం, తరచుగా ఆ వులింతలు ఇవి నిద్రలేమికి సంకేతాలు. ఈ పరిస్థితుల్లో వెంటనే వాహనాన్ని ఆపి వి శ్రాంతి తీసుకోవాలి. ప్రధాన రహదారుల మధ్యలో వాహనాలు పార్క్ చేయరాదు. అత్యవసరమైనప్పుడు రహదా రి అంచున పార్క్ చేసి,హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి.వాహనం వెనుక భాగంలో ప్రతిబింబించే ట్రైయాంగిల్ ను కనీసం 20%-% 30 మీటర్ల దూరంలో ఉంచా లి.రాత్రిపూట లేదా పొగ మం చు కురిసే సమయంలో రిఫ్లెక్టివ్ టేపులు, స్టికర్లు ఉన్న వాహనా లు ప్రమాదాన్ని తీవ్రంగా తగ్గి స్తాయి.

**పాదచారులు, బైక్ రైడర్లకు సూచనలు**

రాత్రి సమయంలో నల్లటి బ ట్టలు ధరించ కూడదు తద్వా రా వేరే వాహనాలకు కనిపించ డంలో ఇబ్బంది కలుగుతుంది. బైక్‌లపై రిఫ్లెక్టివ్ జాకెట్లు, హెల్మె ట్ పై రిఫ్లెక్టివ్ స్టికర్లు తప్పని సరిగా ఉపయోగించాలి. రహ దారిని దాటేటప్పుడు రెండు వైపులా జాగ్రత్తగా పరిశీలించి దాటాలి, ఆకస్మికంగా రోడ్డుపైకి రావద్దు.

# పోడు రైతులకు పట్టాలు ఇవ్వరు

**ఖానాపూర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పాత తాలూకాలోని ఖానాపూర్, కడెం పెంబి, దస్తురాబాద్ మండలాలలోని హరిజన గిరిజన గుండు బీసీ సామాజిక వర్గాలు సైతం గత అనేక సంవత్సరాలుగా పడే ప్రాంతంలో పోడు వ్యవసాయం చేస్తున్న రైతులకు బట్టలు ఇవ్వాలంటూ అర్థ శతాబ్దంగా పోరాటాలు సలిపిన ఇప్పటికీ అవి నెరవేరకపోగా ఆయా గ్రామాల్లో పోడు చేసుకుంటున్న వ్యవసాయదారులకు రైతులకు మధ్య భూ అక్రమాలు జరిగి నాదంటే నాది నాది అంటే నాది అంటూ నా భూమి ఎటు పోయింది ఆటో ఘర్షణలకు దిగుతున్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తో పాటు గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు సైతం పోడు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇవ్వాలని పలుమార్లు అటవీ శాఖకు అరవింద శాఖలకు ఈ భూమి ఎవరితో తేల్చుకొని రైతులకు న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఈ రెండు శాఖల సయోధ్య లేకపోవడం వల్ల నిర్లక్ష్యం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ మేరకు మండలంలోని మస్కాపూర్ గ్రామాల్లో సైతం అటవీశాఖ అధికారులు 40 మంది రైతులకు తల కొన్ని ఎకరాల చొప్పున కేటాయించినట్టు పత్రాలు ఇచ్చారు పట్టాలు మరిచారు ప్రస్తుతం అటల్ శాఖ వారు ఫారెస్ట్ బూమంటూ ఫారెస్ట్ వాళ్లు గట్టుపెట్టాలని ఇలా రాక్షసి ఆక్షేపణలు పెడుతూ తప్పించుకోవడం వల్ల రైతులు మరింత కృంగికపోతున్నారు



ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో అటవీ శాఖకు చెందిన 356 సర్వే నెంబర్లు పదిమంది రైతులకు తల నాలుకలలో చొప్పున అటవీశాఖ అధికారులు పోడు వ్యవసాయం చేసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు రైతులు తెలిపారు అయితే సాగు చేసుకుంటున్న దాంట్లో తమ భూమి మాయమైందని ఈ మేరకు ఖానాపూర్ ఎఫ్ఆర్ఓ తో పాటు డిఎఫ్ అటవీ శాఖలకు ఫిర్యాదు చేసిన లాభం లేకపోయిందని పురుశెట్టి లక్ష్మి కుమారులు చంద్రశేఖర్ 23 జూలైలో ఎఫ్ఆర్ఓ కు 22 ఎఫ్ఆర్ఓ కు ఫిర్యాదులు చేస్తే రెవెన్యూ శాఖకు పంపామని అది రెవెన్యూ శాఖ భూమి కాకపోతే చూస్తామని హామీ ఇచ్చి పంపిన నేటి వరకు వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవు ఈ మేరకు ఈ 350 సర్వే నెంబర్ పై స్థానిక రెవెన్యూ శాఖ అధికారులను ప్రజాజ్యోతి ప్రశ్నించగా ఇది అటవీ శాఖకు చెందిన భూమేనని తమ కెలాంటి సంబంధం లేదని తెలిపారు.



# నేడే చలో బోరాజ్....

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20,( ప్రజా జ్యోతి):** పంట కొనుగోళ్లలో విధిస్తున్న నిబంధనల కారణంగా రైతుల ప రిస్థితి అగమ్యగోచరంగా మా రిందని మాజీమంత్రి, బీఆర్ ఎ స్ జిల్లా అధ్యక్షులు జోగు రా మన్న అన్నారు. రైతుల పక్షాన చేపట్టనున్న చలో భోరజ్ ధ ర్నాను విజయవంతం చేయా లనీ స్థానిక పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పిలుపు నిచ్చారు. ధర్నాలో కాంగ్రెస్, బీ జేపీ మినహా రాజకీయ పార్టీ లు, రైతు సంఘాలు పాల్గొన నున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 21న హాలో రైతన్న చలో బోరజ్ కార్యక్రమాన్ని చేపట్ట ను న్నట్లు తెలిపారు. రైతులు పం డించిన పంట కొనుగోళ్ల విష యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు నూతన నిబంధనలు తీసు కువచ్చి ఇబ్బందులకు గురి చే స్తున్నాయని మండిపడ్డారు. వీ టి కారణంగా రైతులకు మద్ద తు ధర దక్కడం లేదని, తక్కు వ ధరకే ప్రైవేటు కు అమ్ముకుం టున్నారని అన్నారు. పత్తి రై తులకు అండగా చేపట్టనున్న ధర్నాకు రైతులు పెద్ద సంఖ్య లో తరలి రావాలన్నారు. ఎ మ్మెల్యే పాయల్ శంకర్ ఇటీవ ల చేసిన వ్యాఖ్యలను ఖండిం చిన ఆయన తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆఫ్ రికార్డులో ఇరవై శాతం తే మ వచ్చిన పత్తిని సైతం పన్నెం డు శాతం చేయించి కొనుగో ళ్లు చేయించిన విషయాన్నీ గు ర్తు చేశారు. ఈ విషయాన్నీ రి కార్డుల్లో చూపించాలని ఎమ్మె ల్యే చెప్పడం విడ్డూరంగా ఉం దన్నారు. రైతుల ఇబ్బందులు పరిష్కారమైతే తామే ఎమ్మెల్యే కు అభినందనలు తెలుపుతా మన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు రైతులకు న్యాయం చే యని పక్షంలో మరింత ఉధృ తంగా పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాసం నర్సింగ్ రావు, దేవన్న, పోచన్న, జగదీ ష్, పేరోజ్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారిగూడలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20,( ప్రజా జ్యోతి):** ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూని టీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సె ర్చ్) లను నిర్వహించడం జరు గుతుందని ఏఆర్ డిఎస్పి కమ తం ఇంద్రవర్ధన్ తెలిపారు. ఉ దయం ఐదు గంటల నుండి 70 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువపత్రాలు లేనటువంటి 60 ద్విచక్ర వాహనాలు, 10 ఆటో లు, రెండు మ్యాక్స్ వాహనా లను తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్నారు.చట్ట విరుద్ధంగా అక్రమ మద్యం అమ్ముతున్న టువంటి మూడు బెల్ట్ షాపుల ను జప్తు చేశారు. ఈ సంద ర్భంగా డీఎస్పీ ప్రజలతో మా ట్లాడుతూ గంజాయి, మాద కద్రవ్యాలకు దూరంగా ఉండా లని సూచించారు. ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు నిర్వ హించకుండా ఉండాలని సూ చించారు.ప్రజలు యువత వా హనాలలో ప్రయాణించేటప్పు డు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ట్రాఫిక్ నియ మాలు పాటించాలని సూచిం చారు. ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలి యజేస్తూ వాటి ఏర్పాటుకు కృ షి చేయాలని తెలిపారు. మహి ళల పట్ల గౌరవంగా వ్యవహరి స్తూ ఉండాలని, ఎలాంటి గృ హహింస చర్యలకు పాల్పడ కుండా ఉండాలని సూచించా రు. రాత్రి సమయాలలో అనవ సరంగా తిరగరాదని, ఈవిటీ జింగ్, మహిళలను వేధించడం లాంటివి నిర్వహించకూడదని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిం చారు.



# ప్రజలలో చైతన్యం కోసం జిల్లా పోలీసుల ప్రయత్నం

**డయల్ 100 తో గ్రామ గ్రామా న అవగాహన కార్యక్రమాలు**

**జిల్లాలో 19 పోలీస్ స్టేషన్ లో డయల్ హండ్రెడ్ బృందాలచే కార్యక్రమం**

**గత మూడు వారాలలో 173 గ్రామాలను సందర్శించిన పో లీసు సిబ్బంది**

**మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ క్లబ్, ఉమెన్ సేఫ్టీ, పో లీస్ అక్క, పోలీస్ మీకోసం లాంటి వాటిపై అవగాహన**

**ప్రజల ధన, మాన, ప్రాణ భద్ర త పోలీసుల బాధ్యత : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** ప్రజల రక్షణకై, భద్రతకి జిల్లా పోలీసులు అప్రమత్తతో ఉం టూ విధుల నిర్వహణ చేపట్ట డం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలి పారు. గురువారం స్థానిక పోలీ స్ ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, గత మూడు వారాలుగా జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ కా ర్యాలయాల పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న డయల్ హండ్రెడ్ సిబ్బంది, గ్రామాలను సందర్శి స్తూ ప్రజలలో చైతన్యపరిచే కా ర్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జి ల్లాలోని మొత్తం 19 మండలా లలోని డయల్ 100 పోలీసు సిబ్బంది గ్రామాలు, పట్టణం లోని వార్డులలో సందర్శిస్తూ పోలీసు మీకోసం కార్యక్రమా లు నిర్వహిస్తూ, ప్రస్తుత సమా జంలో జరుగుతున్న నేరాలపై మరియు ప్రజలు చేస్తున్న పొర పాట్లపై, వాటి వల్ల కలుగు అ నార్థాలపై, సవివరంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. అందులో ముఖ్యంగా సైబర్ క్రైమ్ ద్వారా నవీన ప ద్ధతుల్లో సైబర్ నేరగాళ్లు ప్రజ లను మోసం చేస్తున్న విధానా లను వివరించడం జరుగు తుంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి రోడ్ సేఫ్టీ క్లబ్ పేరుతో జిల్లాలో మొట్ట మొద టిసారిగా ప్రారంభించబడిన కార్యక్రమంలో ప్రజల పెద్ద ఎ త్తున పాల్గొనాలని పిలుపు ని చ్చారు. మహిళల పట్ల జరుగు నేరాలపై, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరు గుతుంది. ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా ప్రజ లలో చైతన్య పరచడం జరు గుతుందని తెలిపారు. మహి ళలు, చిన్నారుల పట్ల జరుగు నేరాలు, పోక్సో చట్టం పై ప్రజ లకు అవగాహన కల్పించి, గు డ్ టచ్, బ్యాడ్ టచ్ లపై సవి వరంగా వివరిస్తున్నట్టు తెలి పారు. ముఖ్యంగా రోడ్డు ప్రమా దాలు జరుగుతున్న సందర్భం లో ప్రజలు ట్రాఫిక్ నియమ ని బంధనలు పాటించాలని, ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించి వాహనం నడపాలని సూచించారు. మ ద్యం మత్తులో వాహనాలు న డపకుండా ఇతరులకు ప్రమా దాలు చేయకుండా తాము ప్ర మాదాలకు గురి కాకుండా ఉం డాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి యువత దేశ భవిష్యత్తును నాశనం చే స్తుందని, విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. జిల్లా పో లీసులు 24 గంటలు ప్రజల ధ న, మాన, ప్రాణ రక్షణకై విధు లను నిర్వర్తిస్తుంటారని, ఏ సం దర్భంలోనైనా ఎలాంటి అత్య వసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 ద్వారా జిల్లా పోలీసుల స హాయాన్ని పొందవచ్చని తెలి పారు. జిల్లాలో ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు జరి గిన సమాచారం మీకున్న, మె సేజ్ యువర్ ఎస్పి అనే కార్యక్ర మం ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కు వా ట్సాప్ ద్వారా సమాచారాన్ని అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచబడతాయని తె లిపారు. సుదూర ప్రాంత ప్రజ లు తమ సమస్యలను తమ ప్రాంతంలో జరిగే ఆసాంఘిక కార్యకలాపాల పట్ల సమాచా రాన్ని అందించవచ్చు అని తెలి పారు.





# అసిఫాబాద్‌లో కన్నుల పండు వగా కార్తీక దీపోత్సవం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** కుమరంభీం ఆసిఫాబాద్ ని యోజకవర్గంలో కార్తీక మాసం శోభ సంతరించుకుంది. తెలం గాణ భవన్‌లో జరిగిన కార్తీక దీపోత్సవం కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. స్థా నిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వ ర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి కుటుంబ సమేతంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కళ్యా ణం అత్యంత భక్తిశ్రద్ధలతో ని ర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో తరలివచ్చి, దీపాలు వెలిగిం చి, స్వామివారి కృపకు పాత్రు లయ్యారు. భక్తుల కోలాహలం, సాంస్కృతిక కార్యక్రమాలతో తెలంగాణ భవన్ ఆధ్యాత్మిక తేజస్సుతో వెలిగిపోయింది. సనాతన ధర్మ గొప్పదనాన్ని, మన సంస్కృతి వైభవాన్ని చా టిచెప్పేలా ఈ కార్యక్రమం దిగ్వి జయంగా జరిగింది. భక్తులంద రికీ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయ రహదారిని అడ్డుకోవడం, ట్రాఫిక్ అంతరాయం కలిగించడం చట్టరీత్యా నేరం

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** జాతీయ రహదారిపై అత్యవస ర సేవల వాహనాలు ప్రయాణి స్తూ ఉంటాయని వాటిని అడ్డు కోవడం చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని ఆది లాబాద్ డీఎస్పీ యల్ జీవన్ రెడ్డి తెలిపారు. యువత కేసు ల బారిన పడకుండా వారి భవి ష్యత్తులను నాశనం చేసుకోకూ డదని తెలిపారు. అంబులెన్స్, అగ్నిమాపక, వాహనాలు ఆస్ప త్రి లకు వెళ్లేవారికి అసౌకర్యం కలిగే చర్యలు చేయవద్దన్నా రు. యువత కేసుల వల్ల ఉద్యో గ అవకాశాలను కోల్పోకుండా ఉండాలని సూచించారు.



# ప్రజా ప్రభుత్వం కల్పించిన వాట్సాప్ సేవలు ప్రజలు వినియోగించుకోవాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్ ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు ముంగిటనే కల్పించాలన్న సంకల్పంతో మీ సేవలను వాట్సాప్ లో పెట్టి ప్రజలకు సులభతరంగా 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580 పైగా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే అవకాశాన్ని ఏర్పాటు చేసిందని నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కల్పిస్తున్న "మీ" సేవలు వినియోగించుకోవాలని కోరారు ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మరింత సేవలకు మేలు కలుగుతుందని బొజ్జుపటేల్ అన్నారు ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కులం ఆదాయం నివాసంతో పాటు పలు రకాల సంబంధించిన ప్రజలకు సర్టిఫికెట్లు దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజా ప్రభుత్వం వాట్సాప్ నెంబర్ 8096958096 కు వాట్సాప్ చేసి వివరాలను పొంది సౌకర్యాలు వినియోగించుకోవాలని ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలను శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ కోరుతున్నారు



# స్వతంత్ర సమరానికి స్ఫూర్తి వందేమాతర గీతం

✦ బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**మంచిర్యాల /చెన్నూర్ ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** వందేమాతర గీతం ఆంగ్లేయుల పరిపాలన నుంచి విముక్తి పొందటానికి జరిగిన స్వాతంత్ర సమరానికి వందేమాతర గీతం స్ఫూర్తిగా నిలిచిందని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. చెన్నూరులో ఏర్పాటు చేసిన సామూహిక వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంగ్లేయుల పాలనలో చిన్నాభిన్నమైన భారత దేశ ఆర్థిక వ్యవస్థ నరేంద్ర మోడీ పాలనలో సరిదిద్దబడి నేడు ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా భారతీ ఎదిగిందని వందేమాతర గీతం స్ఫూర్తితో భారతీయు లందరూ స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి దేశాన్ని ప్రపంచంలో మొదటి ఆర్థిక శక్తిగా తీసుకు పోవడానికి విద్యార్థులు పౌరులు కృషి చేయాలన్నారు . వందేమాతర గీతం నిత్యం ఆలపించాలని దేశంలో అన్ని పాఠశాలల్లో ఈ గీతాన్ని ఆలపించు చున్నప్పటికీ కొన్ని స్వార్థ రాజకీయాల కారణంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కొందరికి గీతం పాడకుండా వెసులుబాటు ఇచ్చిందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఆ వెసులుబాటులో తొలగించి వందేమాతర గీతం ఆలాపన తప్పనిసరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిరకుంట మాజీ సర్పంచ్ దేవరనేనీ సంజీవరావు అతిథిగా పాల్గొన్నారు . పట్టణ అధ్యక్షులు తుమ్మ పాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బత్తుల సమ్మయ్య , జిల్లా కార్యదర్శి రత్న లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రాపర్తి వెంకటేశ్వర్, కొండపాక చారి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏతం శివకృష్ణ , చెన్నూరు రూరల్ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కాయిత రాజేష్ , జిల్లా బిజెపి కార్యవర్గ కేవి యం శ్రీనివాస్, మద్ద మధుకర్, మానిక రౌత్ శంకర్, కాయిత వెంకటేష్,తుమ్మ చిరంజీవి,వెంకట్, చెన్నూరు రూరల్ నాయకులు ఎం. శంకర్, ఆలం బాపు , తదితర బీజేపీ నాయకులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# బీసీ ఫెడరేషన్ లకు నిధులను విడుదల చేయాలి

✦ మంచిర్యాల జిల్లా బీసీ హక్కుల పోరాట సమితి



**మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** బీసీ ఫెడరేషన్ లకు నిధులను విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం డిమాండ్ చేశారు .వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వస్తే బీసీ ఫెడరేషన్లకు సహకార సంఘంలో ఎన్నికల నిర్వాహణకు 10 లక్షల ఆర్థిక సహాయం బీసీ ఫెడరేషన్ లకు కార్పోరేషన్లకు 10 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు అవుతున్న ఏ కార్పొరేషన్ కు కూడా నిధులు విడుదల చేసిన పాపాన పోలేదన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోని నమ్మి బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వస్తే బీసీ సమాజాన్ని నట్టేట ముంచిన ప్రభుత్వం గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉండి ఏనాడూ కార్పొరేషన్ లకు, ఫెడరేషన్ లకు నిధులను విడుదల చేసిన పాపాన పోలేదన్నారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ అధికారం చేపట్టి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్న నిధులు విడుదలపై ఊసే లేకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నిదులు విడుదల చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా డిమాండ్ చేస్తున్నామన్నారు . లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, షాకపురి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి, రాళ్ల బండి రాజన్న, సతీష్ , ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్‌పై స్పందించిన ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

**25 వేల ఆర్థిక సహాయం**

**మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్‌పై వెంటనే స్పందించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వెంటనే 25 వేల ఆర్థిక సహాయం చేశారు .వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన దొంతమల్ల నరేష్ %-% మౌనిక దంపతుల కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వెంటనే స్పందించారు. శిశువు ఆరోగ్యం, ఉన్న పరిస్థితులపై హైదరాబాద్ యశోద హాస్పిటల్ వైద్యులతో స్వయంగా మాట్లాడి, తక్షణ ఆర్థిక సహాయం కింద 25 వేల అందజేశారు. తమ ఇబ్బందిని గమనించి స్పందించి ఆర్థిక సహాయం చేసిన ఎంపీ వంశీ కు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.





# రైతుల సమస్యలు పరిష్కరించాలి

**కేంద్ర మంత్రి ని కలిసిన బిజెపి ఎమ్మెల్యే లు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** తెలంగాణ శాసనసభ సభ్యు లు, ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల శంకర్ గురువారం హైదరాబాద్ లో కేంద్ర వినియోగదారుల వ్యవ హారాలు, ఆహారం, ప్రజా పంపి ణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని మర్యాదపూర్వకంగా కలిశా రు. ఆదిలాబాద్ జిల్లా సోయా రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను మంత్రికి వివరించా రు.అతి వర్షాలు, అనియత వా తావరణం కారణంగా ఆదిలా బాద్ జిల్లాలో సోయా గింజలు పూర్తిగా రంగు మారి, కేంద్ర ని ల్వ సంస్థలు (సిడబ్ల్యుసి) ఈ పంటను కొనుగోలు చేయడా నికి నిరాకరిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసు కొచ్చారు. ఈ సహజ విపత్తు రై తుల నియంత్రణలో లేని విష యం కాగా, చిన్న, సన్నకారు రై తులు భారీ ఆర్థిక నష్టాన్ని ఎ దుర్కొంటున్నారని, ఆదిలాబా ద్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతం కావడంతో రైతులకు ఇతర జీవనోపాధి మార్గాలు లేని పరిస్థితిని వివరించారు. ఈ సీజన్‌కు మాత్రమే ఫ్యాక్ నిబంధనల్లో ప్రత్యేక సడలింపు ఇచ్చి, రంగు మారిన సోయా ను వెంటనే కొనుగోలు చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రిని కోరారు. ఖకేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ అంశాన్ని అవగాహన చేసుకుని, రైతుల బాధను దృష్టిలో ఉంచుకుని సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సం బంధిత అధికారులతో చర్చిం చి, అవసరమైన సడలింపు ఇవ్వడానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.రైతు బాధలు తీర్చడమే మా ప్రభు త్వ ధ్యేయం అని, ఆదిలాబాద్ రైతుల సమస్యను తక్షణమే ప రిష్కరించే దిశగా అడుగులు వేస్తాం" అని మంత్రి ఈ సంద ర్భంగా తెలిపారు.

# విద్యార్థులకు చదువు తోనే భ విష్యత్తు

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా జ రిగిన 58 వ జాతీయ గ్రంథాల య వారోత్సవాల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, గ్రం థాలయ చైర్మెన్ మల్లెపూల న ర్సయ్యతో కలిసి ఎమ్మెల్యే వె డ్మబొజ్జు పటేల్, తదితరులు గంగారాం. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ ఈ కా లం విద్యార్థులకు ప్రభుత్వ ఉ ద్యోగాలకు గానీ ఇతర పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వడానికి గ్రంథాలయాలు ఎంతో ఉప యోగ పడుతున్నాయిని , మే ము చదువుకునే రోజుల్లో ఎ లాంటి సౌకర్యాలు లేక మేడి చెట్ల కింద నీడకు చదువుకొనే వాళ్ళం అని ఆయన అన్నా రు . నేటి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నందున ప్రతి ఒక్కరు కష్టపడి విజయాల వైపు అడుగులెయ్యాలని అన్నారు . ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ గారు , చైర్మెన్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చలి తీవ్రత దృశ్య పాఠశాలలల్లో సమయపాలనలో మార్పులు చేయాలి

**డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో తిర్యాణి మండల విద్యాధికారి కి వినతి**



**వాంకిడి నవంబర్ 20( ప్రజా జ్యోతి ) :** కొమురం భీం జిల్లా వ్యాప్తంగా చలితీవ్రత ఎక్కువగా ఉండటంతో జిల్లాలో సింగిల్ డిజిట్. ఉష్ణోగ్రత పడిపోవటంతో పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాలల కు ఉదయం పూట రావటానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికనంద్. కార్తిక్ అన్నారు. తిర్యాని మండల విద్యాధికారికి వినతిపత్రం అందించారు. చలి దృశ్య విద్యార్థుల ఆరోగ్య భవిష్యత్తుని ఆలోచించి పాఠశాల సమయాల్లో మార్పులు చేయాలని అన్నారు ఉదయం పూట 10 గంటలకు మరియు సాయంత్రం 3 గంటలకు సమయం కుదింపు చేయాలని అన్నారు ఉదయం పూట పాఠశాలలకు దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు దీంతో జిల్లావ్యాప్తంగా చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు కొమురం భీం జిల్లా ఎక్కువగా కొండాలో మరియు గుట్టల ప్రాంతం ఉన్నందున చలి తీవ్రత ఎక్కువగా ఉంది దీంతో చలి ఎక్కువగా జిల్లాలో నమోదు అవుతోంది ఉదయం పూట సాయంత్రం పూట పూర్తిగా మంచు పడుతుంది దీంతో విద్యార్థులకు పాఠశాలలకు రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని పాఠశాల సమయసారని మార్పులు చేయాలని డివైఎఫ్ఐ గా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టీకానంద్ గుడిసెల కార్తీక్ పాల్గొన్నారు.

# మహిళలకు ప్రతి నెల 2500 వందలు ఇవ్వాలి

**రాజీవ్ యువవికాస్ పథకాన్ని అమలు చేయాలి**

**కుటికెల ఆనంద్ రావు సీఐటీయూ మండల కన్వీనర్ కెరమ**



**నవంబర్ 20( ప్రజా జ్యోతి ):.** కేరమేరి మండల కేంద్రంలో కుటికెల ఆనంద్ రావు సీఐటీయూ మండల కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించాడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ. 50వేల నుండి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షలా 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్ధిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు.ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్ధిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, అన్నారు అదే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రంగానే 18 ఎండ్లు నిండిన ప్రతి మహిళలకు నెలకు 2500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ సంగతి తెలిసిందే ఇచ్చినా మాట నిలపెట్టుకోవలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను ఒక్కవేల ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అన్నారు ఇప్పటికైనా మహిళలకు ఇచ్చిన మాట నిలపెట్టకోవలని లేనిపక్షంలో మహిళలను నిరుద్యోగుల ను కలుపుకొని సీఐటీయూ పక్షాన ఆందోళనలు చేస్తామని మండిపడ్డారు.

# మంచిర్యాల రాఘవేంద్ర పిల్లల ఆసుపత్రిలో బాలుడి మృతి

వివరాల ప్రకారం ఈ నెల 18 న కాశిపేట మండలం కొండాపూర్ యాపకు చెందిన కార్తీక్ అనే బాలుడిని శ్వాస కొస ఇబ్బందుల కారణంగా బందువులు మంచిర్యాలకు వచ్చి ప్రైవేట్ పిల్లల ఆసుపత్రిలో చేర్పించారు .ఈ 19 న బాలుడు రాత్రి 8 గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలపడంతో.. లేదు వైద్యం వికటించి డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల బాలుడు చనిపోయారని బంధువులు ఆరోపించారు. ఆసుపత్రి ఎదుట నిరసన చేపట్టారు . దాంతో మంచిర్యాల సిఐ తన సిబ్బందితో ఆసుపత్రి ని సందర్శించి ఎలాంటి సంఘటనలు జరుకకుండా ఆస్పత్రి వద్ద భారీ బంధువస్తు ఏర్పాటు చేపించారు .ఈ సందర్భంగా బాలుడి బందువులు బాధతో ఆసుపత్రి సిబ్బందిని నిలదీశారు . నాలుగు నెలల బాలుడు కార్తీక మృతి మరణాన్ని గోప్యంగా ఉంచారని ఆరోపిస్తు, ఆగ్రహించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ విషయమై ఆసుపత్రి వర్గాలు తెలిపిన వివరాలు మరొక రకంగా ఉన్నాయి. నాలుగు నెలల బాలుడు కార్తీక్ ను శ్వాస కొస ఇబ్బందుల కారణంగా ఆసుపత్రికి తీసుకు వచ్చారని , చికిత్సను కొనసాగించామని , బాలుడు కార్తీక మృతి మరణాన్ని గోప్యంగా ఉంచారనడం సరికాదని అన్నారు .ఏది ఏమైనా బాలుడి మరణం కుటుంభ సభ్యులను ఎంతో బాధకు గురి చేసింది .



# ఆదిలాబాద్ లో ఘణంగా టి ప్పూ సుల్తాన్ జయంతి

**పాల్గొన్న మాజీ డిసిసి అధ్య క్షుడు సాజిద్ ఖాన్**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 20, (ప్రజా జ్యోతి):** టిప్పు సుల్తాన్ 275వ జయంతిని ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అదిలాబాద్ భగ త్ సింగ్ నగరంలో మెగా రక్త దాన శిబిరం నిర్వహించారు. అదిలాబాద్ మాజీ డీసీసీ అ ధ్యక్షులు సాజిద్ ఖాన్, షేక్ షకీల్, భీమ్ ఆర్మీ జిల్లా అ ధ్యక్షులు,అమన్ ఫౌండేషన్ అ దిలాబాద్ అధ్యక్షుడు అర్బాత్ ఖాన్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాం క్షలు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న పొనకల్ సొసైటీ.



**జన్నారం,నవంబర్20(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం, చైర్మన్ అల్లం రవి కృషి, డైరెక్టర్ల సహకారంతో పొనకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాష్ట్రస్థాయి ఉత్తమ సహకార సంఘం అవార్డు అందుకుంది. 72వ ఆల్ ఇండియా కో-ఆపరేటివ్ సహకార వారోత్సవాలను పురస్కరించుకొని జన్నారం మండలంలోని పొనకల్ వ్యవసాయ సహకార సంఘం రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను తెలంగాణ సహకార సంఘం యూనియన్ హైదరాబాద్ డిసిఓ సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ ఖుఖ్య వెంకన్న, ఎండి అన్నపూర్ణ ల చేతుల మీదుగా పొనకల్ ప్యాక్స్ చైర్మన్ అల్లం రవి రాష్ట్ర స్థాయి ఉత్తమ సహకార సంఘం అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పొనకల్ కార్యదర్శి కావటి రాజన్న తదితరులు పాల్గొన్నారు

# టీఆర్పి మంచిర్యాల జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులుగా ఎండి ఇలియాస్



**మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులుగా ఎం.డి. ఇలియాస్ నియమించారు . మంచిర్యాల టీఆర్పి జిల్లా కార్యాలయంలో గురువారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులుగా ఎంపికైన ఇలియాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, తీన్మార్ మల్లన్నకు , ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ కొమ్ముల ప్రవీణ్ కు , జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు . టీఆర్పి పార్టీ బలోపేతానికి కృషి చేసి, మైనారిటీల సమస్యలు పరిష్కారం దిశగా పని చేస్తానని , వచ్చేది బీసీల రాజ్యమే అని ఎస్సి , ఎస్టి , బిసి మైనారిటీలు అందరు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పై తీన్మార్ మల్లన్న సారధ్యంలో మన రాజ్యాధికారం వస్తుందని విశ్వసిస్తున్నారని తెలిపారు. అనంతరం ఎం.డి. ఇలియాస్ ని కూడా జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ శాలువాతో సత్కరించి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కోరారు .



## ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను కలిసిన సింగరేణి మైన్ రెస్క్యూ టీం సభ్యులు

**మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న ను గురువారం సింగరేణి మైన్ రెస్క్యూ టీం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. రెస్క్యూ విభాగం నిర్వహిస్తున్న సేవలు, కార్యాచరణ విధానాలు, శిక్షణా ప్రమాణాలు వంటి అంశాలను వెంకన్నకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రమాద సమయాల్లో రెస్క్యూ టీం సభ్యుల కృషిని, అంకితభావాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న ప్రశంసించి అభినందలను తెలిపారు .

## పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా నిర్వహించాలి

**డివిజనల్ పంచాయతీ అధికారి కె. సతీష్ కుమార్**



**కాసిపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం లో గురువారం బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి కె. సతీష్ కుమార్ కాసిపేట గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు గ్రామ పంచాయతీ లోని పారిశుద్ధ్య పనులను గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి సీషనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు గ్రామంలో నిరంతరం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటా చెత్త సేకరణ జరిపి శేగ్రిగేషన్ షెడ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. అనంతరం వైకుంఠ ధామం నీ సందర్శించి పిచ్చి మొక్కలను తొలగించాలని ఆదేశించారు. తదుపరి సిగ్రీగెషన్ షెడ్ ను సందర్శించి ఎరువు తయారీ విధానాన్ని వివరించారు అదేవిదంగా 100 శాతం ఇంటి పన్నులు ఈ నెల 25 వ తేదీ లోపు వసూలు చేసి పంచాయతీ పద్దులో జమ చేయాలని ఆదేశించారు.అయన వెంట మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్

**కాసిపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని రేగులగూడ ఆశ్రమ పాఠశాల ను గురువారం కాసిపేట మండల స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతులను వంట సామాగ్రిని హాస్టల్ పరిసరాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు



## ప్రతి ఒక్కరు తమ విధులను క్రమశిక్షణతో నిర్వహించాలి

- ఎస్ఆర్పి -1 గని మేనేజర్ ఆత్మరామ్ సహ్నా
- బొగ్గు నాణ్యత వారోత్సవాల పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు

**మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** బొగ్గు నాణ్యత వారోత్సవాల పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులు.... రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి ప్రతి ఒక్కరు తమ విధులను క్రమశిక్షణతో నిర్వహించాలని ఎస్ఆర్పి -1 గని మేనేజర్ ఆత్మరామ్ సహ్నా ఉద్యోగులను కోరారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని శ్రీరాంపూర్ ఒకటవ గని ఆవరణలో గురువారం ఉద్యోగులకు ప్రమోషన్ పత్రాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గని మేనేజర్ పాల్గొనగా, ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ ఆఫీసర్ అరుణ్ తేజ అధ్యక్షత వహించారు. బదిలీ వర్కర్స్ నుంచి జనరల్ అసిస్టెంట్ లు గా ప్రమోషన్ పొందిన 39 మంది ఉద్యోగులకు ఈ సందర్భంగా గని మేనేజర్ ప్రమోషన్ పత్రాలను అందజేశారు. అదేవిధంగా బొగ్గు నాణ్యత వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు కూడా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గని మేనేజర్ మాట్లాడారు.



ప్రమోషన్ పత్రాలు అందుకున్న ఉద్యోగులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రమోషన్ పత్రాలు అందుకున్న ఉద్యోగులు కూడా ఈ సందర్భంగా తమ ఆనందాన్ని, హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు సేఫ్టీ ఆఫీసర్ చంద్ర ముర్మ , అండర్ మేనేజర్లు మోహన్ రెడ్డి ,నరేష్, శ్రీనివాస్, పిట్ ఇంజనీరు రాజేందర్, అసిస్టెంట్ సూపర్నెంట్ పంజాల రాజయ్య, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఏరియా సహాయ కార్యదర్శి ఎం కొమరయ్య, ఫిట్ సెక్రటరీ దాడి రాజయ్య, ఉద్యోగులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కీలక ఖనిజ రంగంలో తెలంగాణ చొరవకు నీతి ఆయోగ్ గుర్తింపు

**మంచిర్యాల, 20, నవంబర్ ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఖనిజ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ కార్యాచరణ ప్రారంభించి మిగిలిన అన్ని రాష్ట్రాల కన్నా ముందున్న నేపథ్యంలో దేశవ్యాప్త గుర్తింపును పొందుతుందని, ఇటీవల నీతి ఆయోగ్ సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి కీలక ఖనిజ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణికి ప్రముఖ స్థానం కల్పించడం దీనికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు అన్నారు. ఈనెల 19వ తేదీన నీతి ఆయోగ్ ప్రకటించిన జాతీయ స్థాయి కీలక ఖనిజాల గుర్తింపు, అన్వేషణ కమిటీలో సింగరేణి సంస్థ కు ప్రాధాన్యతనిస్తూ ఆ సంస్థ సీఎండీని సభ్యునిగా పేర్కొంటూ ఆఫీస్ మెమొరాండం విడుదల చేసిన నేపథ్యంలో భట్టి విక్రమార్కమల్లు గురువారం ఈ ప్రకటన చేశారు. దేశ అవసరాలకు కీలకమైన కీలక ఖనిజాల అన్వేషణను తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రోత్సహిస్తూ ముందుకెళ్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పటికే ఆస్ట్రేలియా, రష్యా, ఘనా వంటి దేశాలతో వ్యాపార విస్తరణ అవకాశాలపై చర్చలు జరుపుతున్నామని, కీలక ఖనిజరంగంలో గల అవకాశాలను అధ్యయనం చేయటానికి ఇప్పటికే ఏజెన్సీలను నియమించుకున్నామని తెలిపారు. ఇటీవల కేంద్రం నిర్వహించిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొని బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు లైసెన్స్ కూడా సాధించిందన్నారు. సింగరేణి ప్రాంతంలోని గుట్టల్లో, ఓపెన్ కాస్ట్ గనుల మట్టిలో, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే ఫ్లై యాష్, బాటమ్ యాష్ లో ఉన్న కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తించడానికి, వాటిని వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలపై కలిసి పని చేసేందుకు జాతీయస్థాయి సంస్థలైన ఎన్ ఎఫ్ టి డి సి, ఐఎంఎంటీ, జె ఎన్ ఏ ఆర్ డి డి సి వంటి సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. దఅదే కాకుండా తెలంగాణ ప్రభుత్వ దిశా నిర్దేశంలో సింగరేణి కీలక ఖనిజ రంగంలో అవలంబిస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. ఇటీవల అసోం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా కేంద్ర గనుల శాఖకు రాసిన లేఖలోనూ కీలక ఖనిజాల విషయంలో సింగరేణి మోడల్ ను స్వీకరించాలని ప్రస్తావించడం మన రాష్ట్ర విధానాలకు జాతీయ స్థాయిలో దక్కుతున్న గుర్తింపుగా భావించవచ్చున్నారు. తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వ చొరవతో రాజస్థాన్ విద్యుత్ ఉత్పదాన్ నిగమ్ లిమిటెడ్ తో కలిసి సింగరేణి సంస్థ 2300 మెగావాట్ల థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పాదనకు కుదుర్చుకున్న ఒప్పందానికి బుధవారం ఆ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఉభయ రాష్ట్రాలకు మేలు చేసే విధంగా, దేశ విద్యుత్ అవసరాలకు తగిన విధంగా సహకరించేందుకు ఈ మెగా ప్రాజెక్టును సంయుక్తంగా చేపట్టామని, రాజస్థాన్ రాష్ట్ర క్యాబినెట్ అనుమతి లభించింది కాబట్టి రాజస్థాన్ లోని సోలార్ వ్యాలీలో ఏర్పాటు చేయనున్న 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్ కు కావలసిన స్థలం త్వరగా సమకూర ుతుందన్నారు. ఒప్పందంలో భాగంగా మరో ఎనిమిది వందల మెగావాట్ల ప్లాంట్ ను ప్రస్తుత మంచిర్యాల సమీపంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్రాంగణంలో ఏర్పాటు చేయనుందని తెలిపారు. క్యాబినెట్ సమావేశంలో సింగరేణి – రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ ఒప్పందానికి అనుమతి ఇచ్చిన రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వానికి తన అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో సింగరేణిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. వీలైనంత త్వరగా ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను ఆదేశించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై కేంద్రానికి బీసీ సమాజ్ అల్టిమేటం.




**రిజర్వేషన్లు లేకుండా స్థానిక ఎన్నికలు చేస్తే ఆందోళనలు తప్పవు- నరెడ్ల శ్రీనివాస్**

**మందమర్రి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న డిమాండ్‌తో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. అగ్రకులాలకు రాజ్యాంగంలోని 103వ అధికరణం ద్వారా కేవలం ఐదు రోజుల్లోనే 10 శాతం ఆర్థిక బలహీన వర్గాల రిజర్వేషన్ ఇచ్చిన కేంద్రం, నలభై ఏళ్లుగా న్యాయం కోరుతున్న బీసీల సమస్యను నిర్లక్ష్యం చేయడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేయాలి, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకుడు సేలేంద్ర సత్యనారాయణ, మైనార్టీ నాయకుడు ఎం.డి. అబ్బాస్, బర్ల సదానందం, చిలగాని సుదర్శన్, ఒజ్జా సాగర్ బాబు, దూడపాక రాజేందర్, శనిగారపు జనార్ధన్, వెన్నంపల్లి రవీందర్, అంకం సాగర్, శీలం మహేందర్, డాక్టర్ పోషం, కంది తిరుపతి, నస్పూరి తిరుపతి, పిల్లి మల్లేష్, బర్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఆకస్మిక తనిఖీ



**జైపూర్: నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలం ఇందారం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను స్టేట్ ఇన్స్పెక్షన్ జెజీఎమ్ (పి), హుడ్కో అధికారి టీ. జనార్ధన్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చిన ఆయన, గ్రామంలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించి నాణ్యత, నిర్మాణ పురోగతిని సమీక్షించారు. తనిఖీ అనంతరం వారు మాట్లాడుతూ, మొత్తం పనులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రయోజనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ బన్సిలాల్, ఏఈ కాంక్ష, పంచాయతి కార్యదర్శి ఏ. సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దోషిగా తేలితే చట్టపరమైన శిక్ష తప్పదు

**రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కేటీఆర్ దోషిగా తేలితే చట్టపరమైన శిక్ష తప్పదని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గురువారం గాంధీ భవన్‌లో ఏఐసీసీ సెక్రటరీ , తెలంగాణ ఇంచార్జి సచిన్ సావంత్ ను మర్యాదపూర్వకంగా కలిసారు . ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ , ఫార్ములాఈ కార్ రేసుకు గవర్నర్ అనుమతి ఇచ్చారంటే, దాని అర్థం సంబంధిత అంశాలపై చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఉన్నదని అన్నారు. తప్పులు చేసి రాజకీయ కుట్రలు చేస్తున్నట్టు ఆరోపణలు చేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేసేందుకు కట్టుబడి పనిచేస్తుందన్నారు తెలిపారు. పార్టీ సిద్ధాంతం మరియు ప్రజా సంక్షేమమే తమ ప్రాధాన్యత అని అన్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మంత్రి వివేక్ వెంకటస్వామి ముచ్చటించారు .

## సాఫ్ట్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక....

**చింతలమానేపల్లి:నవంబర్ 20,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న రైతు విష్ణువర్ధన్ అనే విద్యార్థి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చోడ జెడ్పి పాఠశాల మైదానంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇచ్చోడ లో జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్ దక్కించుకున్నారు. కాగా ఇదే విద్యార్థి రగ్బీ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారు. దీంతో ఎంఈఓ జయరాజు, ఇంచార్జి హెచ్ఎం దాణేష్, పీడి (కోచ్) హరీష్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, పలువురు విద్యార్థికి అభినందనలు తెలిపారు.





# చేప పిల్లల పంపిణీ

**కాసిపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండల కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీ ల పరిధిలో ఉన్న చేరువుల లో మత్స్యకారులకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆడేదల తో మండల కేంద్రం లో మత్సకారుల కు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చేతుల మీదుగా మత్స్యకారుల కు చేప పిల్లల ను అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మేఘన ఉదయ్ అన్నపూర్ణ సౌందర్య ఫిషరి అస్సిటెంట్ నీల మైదం రమేష్ గోలేటి స్వామి సిరాజ్ ఖాన్ జాడి శంకర్ షారూఖ్ తోడేటి ప్రశాంత్ అక్కిపల్లి రాజేష్ మెరుగు శ్రీనివాస్ బాకీ నరేష్ బొగ్గుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు రావడంలో జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం

**మంచిర్యాల ,20,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు రావడంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కృషి అభినందనీయమని మంచిర్యాల జిల్లా అధికారులు కొనియాడారు .కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ. పి. ఓ.లు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.

